ప్రజాశక్తి
ఆదివారం 12 నవంబర్ 2023
5
శ్రీ సత్యసాయి

అబుల్ కలాం ఆజాద్‌కు నివాళి అర్పిస్తున్న జిల్లా సంయుక్త కలెక్టర్ టిఎస్.చేతన్

అబుల్ కలాం ఆజాద్ సేవలు చిరస్మరణీయం

జిల్లా సంయుక్త కలెక్టర్ టిఎస్.చేతన్

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

మౌలానా అబుల్ కలాం ఆజాద్ భారత స్వాతంత్రోద్యమం, విద్యారంగ అభివృద్ధిలో చేసిన సేవలు చిరస్మరణీయం అని జిల్లా సంయుక్త కలెక్టర్ టిఎస్.చేతన్ కొనియాడారు. జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మైనారిటీ సంక్షేమ దినోత్సవం, జాతీయ విద్యా దినోత్సవం వేడుకలను శనివారం కలెక్టరేట్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఒ కొండయ్య, మైనార్టీ నాయకులు పాల్గొని కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రిగా, విద్య ప్రాధాన్యతను గుర్తించి, విద్యతోనే అభివద్ధి సాధ్యమని చాటి చెప్పిన గొప్ప దార్శనికుడని అబుల్ కలాం ఆజాద్ అన్నారు. దేశ స్వాతంత్ర సంగ్రామంలో మహాత్మా గాంధీతో కలసి పోరాటం సాగించారన్నారు. డిఆర్ఒ మాట్లాడుతూ అబుల్ కలాం ఆజాద్ దేశంలో విద్యాభివృద్ధికి చేసిన కృషి ఎనలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో భాగ్యరేఖ, మున్సిపల్ ఛైర్మన్ తుంగ ఓబులపతి, జిల్లా అగ్రి బోర్డు ఛైర్మన్ అవుటాల రమణారెడ్డి, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ వార్డెన్ రఫీ, హాఫిజ్ షామీర్, ఎస్ఎస్ఎ ఎఎంఒ మాలిక్ బాషా, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

పేలుతున్న ధరలు..!

◆ కొండెక్కిన టపాసుల రేటు ◆ అమ్మకాల్లో నిబంధనలు బేఖాతర్

టపాసులకు నిప్పపెట్టకనే ధరల మంటతో పేలుతున్నాయి. అసలు వాటి ధరలు తెలిపే సూచనలేవి లేకుండా విక్రయశాలలకు చేరాయి. బాహాటంగానే నిబంధనలు అతిక్రమించి అమ్మకాలు జోరుగా సాగడం మొదలైంది. అనంతపురం జిల్లాలో 220 టపాసుల విక్రయశాలలకు అనుమతులిచ్చారు. ఇందులో అనంతపురం నగరంలోనే 103 దుకాణాలకు అనుమతులిచ్చారు. వీటిని శ్రీనగర్ కాలనీలో ఏర్పాటు చేశారు. సత్యసాయి జిల్లాలోనూ ఇదే రకంగా ఏర్పాట్లు జరిగాయి. అక్కడ కూడా ఇదే తంతు నడిచినట్టు ఆరోపణలున్నాయి.

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

ఏ వస్తువు అయినా అమ్మకాలు జరపాలంటే విధిగా అమ్మకపు ధర ఆ ప్యాకెట్‌పై ఉండాలి. అదే విధంగా ఎక్కడ తయారయిందన్న చిరునామా విధింగా ఉండాలి. వినియోగదారుడు ఫిర్యాదు చేయడానికి మొబైల్ నెంబరు, మెయిల్ ఐడి విధిగా ఉండాలి. ఇవేవి లేకుండానే టపాసుల విక్రయాలు సాగుతున్నాయి. సాక్షాత్తు తూనికలు, కొలతల శాఖ అధికారుల తనిఖీల్లోనే ఇవి వెల్లడయ్యాయి. ఇంత జరుగుతున్నా వాణిజ్య పన్నుల శాఖ అధికారులు అటువైపు కన్నెత్తి చూసిన దాఖలాల్లేవు. తూనికల శాఖ అధికారులు మాత్రం కొన్ని షాపులను పరిశీలించి రూ.15 వేలు జరిమానా విధించారు.

జీఎస్టీ లేకుండా అమ్మకాలు

ఏ వస్తువులు అమ్మాలన్న విధంగా బిల్లు ఉండాలి. దానికి జీఎస్టీ కట్టాల్సి ఉంటుంది. ఉమ్మడి జిల్లాలో ఏ ఒక్క విక్రయ కేంద్రంలోనూ బిల్లులు విధిగా వేసిన దాఖలాలేవు. ఎటువటి నిర్ణత ధరలు లేకుండా అమ్ముతున్నా ఆ శాఖ అటువైపు కన్నెత్తి చూసిన దాఖలాల్లేవు. ఎంఆర్‌పిపైనే జీఎస్టీని వసూలు చేయాల్సి ఉంటుంది. అసలు ఎంఆర్‌పిలే లేకుండా విక్రయాలు సాగుతున్నప్పుడు జీఎస్టీ ప్రస్తావనే లేకుండా సాగాయి.

అనుమతుల్లోనూ తేడాలు

టపాసుల విక్రయాలకు అనుమతులు తీసుకున్న వాటిల్లోనే ఒక్కో శాఖ వద్ద ఒక్కో రకమైన సంఖ్యలు కనిపించడం గమనార్హం. ఉదాహరణకు సత్యసాయి జిల్లా కదిరిలో చూసినప్పుడు పురపాలక సంఘం వద్ద తీసుకున్న అనుమతులు 29షాపులకున్నాయి. అదే అగ్నిమాపక శాఖ వద్ద తీసుకున్న అనుమతులు 30 ఉన్నాయి. క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తే 35 షాపులున్నాయి. ఈ రకంగా అనుమతులు తీసుకున్న వాటికి ఏర్పాటు చేసిన వాటికి మధ్య భారీ తేడాలే ఉన్నాయి. అనుమతి తీసుకున్న వరకైనా నిబంధనల ప్రకారం ఏర్పాటు చేశారా అంటే అదీ లేదు. 10-15 అడుగుల విస్తీర్ణంలో ఒక్కో షాపు ఏర్పాటు చేస్తామని అనుమతి పొందారు. కాని పెట్టిన దుకాణాలు చూస్తే 20-30 అడుగులు కూడా ఉండటం గమనార్హం. ఇంత జరుగుతున్నా అదికారులు ఎటువంటి చర్యలూ తీసుకున్న దాఖలాల్లేవు. అధికారులు గిఫ్ట బాక్సులతో సైలెంట్ అయిపోయారన్న ఆరోపణలున్నాయి. ధరలపైనా ఏ మాత్రం నియంత్రణ లేకపోవడంతో సామాన్యుడు కొనాలంటేనే భయపడిపోయే పరిస్థితి నెలకొంది.

కదిరి పట్టణంలో ఏర్పాటు చేసిన టపాసుల విక్రయశాల

సమవేశంలో మాట్లాడుతున్న వ్యకాసం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న

ఇళ్ల స్థలాలిచ్చే వరకూ పోరాటం ఆగదు

వ్యకాసం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న

ప్రజాశక్తి-చిలమత్తూరు

పేదలకు కోడూరు సర్వేనెంబర్ 805-6, 805-7 జగనన్న లేఅవుట్‌లో ఇళ్ల పట్టాలు ఇచ్చేంత వరకూ పోరాటం కొనసాగుతుందని వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెదన్న స్పష్టం చేశారు. శనివారం నాడు పేదలు వేసుకున్న గుడిసెలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోడూరు ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకున్న పేదలకు అధికార పార్టీ నాయకుల నుంచి ఒత్తిళ్లు, బెదిరింపులు వస్తున్నాయని చెప్పారు. అధికార పార్టీ నాయకులు చేతనైతే ఇళ్ల పట్టాలు ఇప్పించాలని గానీ, ఇలా బెదిరింపులకు పాల్పడడం సరికాదన్నారు. ఇలాంటి బెదిరింపులకు బెదిరే ప్రసక్తే లేదన్నారు. పేదలకు జిల్లా కలెక్టర్ ఇచ్చిన హామీ మేరకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇళ్ల స్థలాల ఇచ్చేవరకూ పేదల పక్షాన సిపిఎం, వ్యకాసం పోరాటం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం సిపిఎం నాయకులు ఫిరంగి ప్రవీణ్ కుమార్, రామచంద్ర, లక్ష్మి నారాయణ, ఇళ్ల స్థలాల పోరాట కమిటీ సభ్యులు చందు, సదాశివరెడ్డి, రహంతుల్లా, నరసింహ, మణిస్వామి, వేణు రాయల్, నాగరాజు, యస్మిన్ తాజ్, అలివేలమ్మ పాల్గొన్నారు.

సత్యసాయి జయంతి వేడుకలకు

రాష్ట్రపతి, గవర్నర్ రాక

భద్రత ఏర్పాట్లపై ఎస్పీ సమీక్ష

ప్రజాశక్తి-పుట్టపర్తి క్రైం

శ్రీ సత్య సాయిబాబా 98 జయంతి వేడుకలకు రాష్ట్రపతి ద్రౌపదిముర్ము, గవర్నర్ అబ్దుల్ నజీర్‌లు రానున్నారు. ఈ నేపథ్యంలో వారి పర్యటన, భద్రత ఏర్పాట్ల పై ఎస్పీ మాధవరెడ్డి పోలీసు, ఇతర శాఖల అధికారులు, ట్రస్టు సభ్యులతో శనివారం నాడు సమావేశం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ చేతన్, ఆర్డీవో భాగ్యరేఖ, అదనపు ఎస్పీ విష్ణు, డీఎస్పీ వాసుదేవన్ ఏఆర్ డీఎస్పీ విజయ్ కుమార్ తదితరులతో కలిసి ప్రశాంతి నిలయం, పుట్టపర్తి పరిసర ప్రాంతాలను పరిశీలించారు. జయంతి వేడుకలకు కట్టుదిట్టమైన పోలీస్ భద్రత ఏర్పాటు చేసేలా అన్ని శాఖల అధికారులతోనూ మాట్లాడారు. రాష్ట్రపతి, గవర్నర్ పర్యటన సందర్భంగా పుట్టపర్తి పట్టణంలో ఎక్కడెక్కడ బందోబస్తు చేయాలన్న వాటిపై ఆర్డీవో ఇతర శాఖల అధికారులతో చర్చించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని శ్రీ సత్యసాయిబాబా జయంతి వేడుకల్లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా విజయవంతం చేసేందుకు భద్రతా ఏర్పాట్లను పూర్తి స్థాయిలో ప్రణాళిక బద్ధంగా చేపట్టనున్నట్లు ఎస్పీ తెలిపారు. దేశ, విదేశాల నుంచి వచ్చే భక్తులు, పర్యాటకులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా భద్రత ఏర్పాట్లు చేయనున్నట్లు చెప్పారు. ట్రాఫిక్ సమస్య రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆయన పోలీసు సిబ్బందికి తెలియజేశారు. వివిఐపిలు, విఐపిలు ఉండే గణేష్ గేట్ గోపురం, వెస్ట్‌గేట్, శాంతిభవన్, సాయి కుల్వంత్, భోజన సముదాయాల శిబిరాలు, ప్రశాంతి నిలయం పరిసర ప్రాంతాల్లో గట్టి బందోబస్తు చేపట్టాలన్నారు. ఈనెల 18 నుంచి 24 వరకు జరిగే శ్రీ సత్యసాయిబాబా జయంతి వేడుకలు ముగిసేంత వరకు జిల్లా పోలీస్ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బి సిఐ రవీంద్రారెడ్డి, పట్టణ సిఐ కొండారెడ్డి, ఆర్ఐ టైటాస్, ఎస్ఐ సురేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పుట్టపర్తిలో పర్యటిస్తున్న ఎస్పీ మాధవరెడ్డి

15న హిందూపురానికి సామాజిక సాధికార బస్సుయాత్ర

విజయవంతం చేద్దాం : వేణురెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న వేణురెడ్డి

ప్రజాశక్తి-హిందూపురం

వైసిపి ఆధ్వర్యంలో జరుగుతున్న సామాజిక సాధికార బస్సు యాత్ర ఈ నెల 15న హిందూపురం పట్టణానికి వస్తుందని, ఇందులో వైసిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆ పార్టీ నాయకుడు వేణురెడ్డి కోరారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో పట్టణంతో పాటు రూరల్ మండలాల వ్యాప్తంగా ఉన్న వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకులు, ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వేణురెడ్డి మాట్లాడుతూ 15న సాయంత్రం 4 గంటలకు పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్‌లో బహిరంగ సభ ఉంటుందన్నారు. సభకు పార్టీ రాయలసీమ కో ఆర్డినేటర్, విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా, సినీ నటులు అలీతో పాటు ఇతర ముఖ్య నాయకులు హాజరు అవుతారన్నారు. నియోజకవర్గంలోని వైసిపి నాయకులు అందరం కలిసి ఈ యాత్రను జయప్రదం చేద్దాం అని కోరారు. ఈ సమావేశంలో వైసిపి నాయకురాలు మధుమతి రెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి కొటిపి హనుమంత రెడ్డి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఇంద్రజ, వైస్ ఛైర్మన్ జబీవుల్లా, మున్సిపల్ కౌన్సిలర్లు, జెసిఎస్ జిల్లా కో ఆర్డినేటర్ మారుతిరెడ్డి, పట్టణ ఏ బ్లాక్ కన్వీనర్ సాధిక్, హిందూపురం మండల కన్వీనర్ రాము, జడ్పిటిసి నాగభూషణప్పతో పాటు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కు అందజేత

ప్రజాశక్తి-హిందూపురం

వైద్య సేవలతో పాటు ఆర్థికంగా వెనుకబడిన వారికి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సహకారం అందిస్తున్నారని వైసిపి ఇన్‌ఛార్జి దీపిక వేణురెడ్డి తెలిపారు. గత ఆరు నెలల క్రితం చిలమత్తూరు మండలం కొత్త సాములపల్లికి చెందిన చంద్రశేఖర్ రెడ్డి రోడ్డు ప్రమాదంలో తలకు తీవ్ర దెబ్బలు తగిలాయి. ఈయన వైద్య చికిత్సల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి అందిన రూ.4లక్షలను శనివారం అందించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు వేణురెడ్డి, చిలమత్తూరు ఎంపిపి పురుషోత్తమ రెడ్డి, మండల కన్వీనర్ సానె ప్రభాకర్ రెడ్డి, ఎంపీటీసీ రాఘవేంద్ర రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు హనుమంత రెడ్డి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు నయీముల్లా, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

బాధితులకు చెక్కును అందిస్తున్న వైసిపి ఇన్‌ఛార్జి దీపిక

లబ్ధిదారులకు గ్యాస్ కనెక్షన్ పంపిణీ

ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కింద సిరి నరసింహ గ్యాస్ కనెక్షన్ ప్రశాంత్ గౌడ్, ప్రణీత్ గౌడ్ ఆధ్వర్యంలో అర్హులైన లబ్ధిదారులకు ఉచితంగా గ్యాస్ కనెక్షన్‌ను వైసిపి ఇన్‌ఛార్జి దీపిక చేతుల మీదుగా శనివారం అందించారు. ఈ సందర్భంగా దీపిక మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కింద ఉచితంగా గ్యాస్ కనెక్షన్ ఇస్తోందన్నారు. ఈ పథకం కింద గ్యాస్ కనెక్షన్ తీసుకున్న వారికి గ్యాస్ స్టవ్, సిలిండర్, గ్యాస్ పైప్, రెగ్యులేటర్లను ఉచితంగా అందిస్తోందన్నారు. ఒక సిలిండర్‌కు రూ.300 సబ్సిడీని కూడా ఇస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ జబివుల్లా, ఎజెన్సీ నిర్వహకులు, న్యాయవాది వెంకటరెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

మంత్రి పెద్దిరెడ్డిని కలిసిన వైసిపి నాయకులు

ప్రజాశక్తి -పెనుకొండ

రాష్ట్ర మంత్రి, వైసిపి రాయలసీమ రీజనల్ కో ఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని పెనుకొండ వైసిపి నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. పెనుకొండలో 2024లో సానే ఉమారాణి నాయకత్వంలో వైసిపి గెలుపు కోసం పని చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని పెద్దిరెడ్డికి తెలియజేశారు. పెనుకొండలో ఇంజినీరింగ్ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాల వచ్చేలా సహకారం అందించాలని కోరారు. మంత్రిని కలిసిన వారిలో పెనుకొండ సింగిల్ విండో మాజీ అధ్యక్షులు నల్లపరెడ్డి కృష్ణారెడ్డి, రొద్దం నాయకులు ధనుంజయ రెడ్డి, విద్యార్థి విభాగం నాయకుడు దుద్దేబండ రాము, బెంగుళూరు వైసిపి ఫోరమ్ సభ్యుడు ముకుంద రెడ్డి ఉన్నారు.

పెద్దిరెడ్డికి పుష్పగుచ్చం అందిస్తున్న పెనుకొండ వైసిపి నాయకులు

పార్టీలకతీతంగా గ్రామాల అభివృద్ధి : ఎమ్మెల్యే

సీసీ రోడ్లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సిద్ధారెడ్డి

ప్రజాశక్తి-నల్లచెరువు

పార్టీలకతీతంగా ప్రతి గ్రామానికి రహదారి నిర్మించి, అత్యవసర సేవలు అందుబాటులోకి తీసుకొచ్చామని ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి తెలిపారు. మండల పరిధిలోని బండ్రేపల్లి నుంచి చెర్లోపల్లి రిజర్వాయర్ వరకూ నిర్మించిన తారురోడ్డు, బండ్రేపల్లిలో నిర్మించిన సీసీ రోడ్లను శనివారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని 135 గ్రామాలకు సిఎం జగన్ సహకారంతో అప్రోచ్ రోడ్డు నిర్మించామన్నారు. వైసిపి పాలనలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథాలకాలను చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు ప్రభుత్వంపై బురదజల్లుతున్నాయన్నారు. ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని, 2024 ఎన్నికల్లో టిడిపికి మరోమారు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో ఎంపిపి కె.రమణరెడ్డి, వైస్ ఎంపిపి నారాయణస్వామి, అధికారులు, వైసిపి మండల కన్వీనర్ బట్టి హైదర్‌వలి, వివిధ గ్రామాల సర్పంచులు, కో ఆప్షన్ సభ్యులు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

ప్రజాశక్తి-మడకశిర

దేశంలో కానీ రాష్ట్రంలో కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కె.సుధాకర్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ముందడుగు కార్యక్రమంలో భాగంగా ఆయన శనివారం రొళ్ల మండల పరిధిలోని పిల్లిగుండ్లు, పిల్లిగుండ్ల గొల్లహట్టి, ఆవినకుంట, నాశేపల్లి, గ్రామాల్లో ప్రచారం చేశారు. సుధాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హయాంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని, మరొక అవకాశం ఇస్తే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. మండల కన్వీనర్ ఎస్.గౌడప్ప మాట్లాడుతూ రఘువీరారెడ్డి హయాంలో నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, కాంగ్రెస్‌కు మరొక అవకాశం కల్పించాలని కోరారు. ప్రతి గ్రామంలో వారికి ప్రజలు నీరాజనం పలికారు.

ముందడుగు కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

ఉమర్‌కు జాతీయ సేవాపురస్కారం

ప్రజాశక్తి-గోరంట్ల

పట్టణానికి చెందిన టిడిపి యువ నాయకుడు, సామాజిక సేవకుడు ఉమర్‌ఖాన్‌కు జాతీయ సేవా పరస్కారం దక్కింది. గుంటూరులో క్రైస్తవ సాహిత్య అకాడమీ 17వ వార్షికోత్సవ సందర్భంగా ఉమర్‌కు సేవా రత్న పురస్కారాన్ని అందించారు. ఈయన కరోనా సమయంలో ప్రజలకు విశేష సేవలు అందించారు. అన్నదానం, వస్త్ర దానం, విద్యార్థులకు విద్యాసామగ్రి అందిస్తూ పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. ఈ కార్యక్రమాలను గుర్తించి క్రైస్తవ సాహిత్య అకాడమీ అవార్డుకు ఎంపిక చేశారు. ఉమర్ అవార్డుకు ఎంపిక కావడంపై పలువురు ఆయనకు అభినందనలు తెలిపారు.



ఉమర్‌ను జాతీయ సేవా పురస్కారంతో సత్కరిస్తున్న క్రైస్తవ సాహిత్య అకాడమీ సభ్యులు

ఒక్కలిగలను ఆదుకున్న ఘనత సిఎం జగన్‌దే

ప్రజాశక్తి-మడకశిర

రాష్ట్రవ్యాప్తంగా ఒక్కలిగ సామాజిక వర్గాన్ని ఆదుకున్న ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందని కుంచిటి ఒక్కలిగ రాష్ట్ర కార్పొరేషన్ ఛైర్మన్ నళిని రంగేగౌడ్ తెలిపారు. పట్టణంలో శనివారం ఆయన మాట్లాడుతూ కుంచిటి ఒక్కలిగల అభివృద్ధికి వైసిపి ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ఉమ్మడి అనంతపురం, చిత్తూరు జిల్లాలకు పరిమితమైన కుల ధ్రువీకరణ పత్రాన్ని రాష్ట్ర వ్యాప్తంగా నివసిస్తున్న అందరికీ వర్తించేలా జిఒ జారీ చేశారన్నారు. అనంతరం రంగేగౌడ్ ఆధ్వర్యంలో అగళి మండల ఎంపిపి రేణుక కామరాజ్, ఎంపిటిసి బసవరాజ్, వైసిపి నాయకులు సిఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో నాయకులు మల్లికార్జునగౌడ్, న్యాయవాది గుర్రపుకొండ నరసింహమూర్తి, గడ్డం నర్సేగౌడ్, శ్రీరామప్ప, నరసింహప్ప, తిమ్మప్ప, నాగరాజుగౌడ్, పాల్గొన్నారు.

నిర్ణయించిన ఫీజునే వసూలు చేయాలి

బత్తలపల్లి : పదో తరగతి పరీక్షల ఫీజును ప్రభుత్వం నిర్ణయించిన మేరకే వసూలు చేయాలని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు గోగులమూర్తి డిమాండ్ చేశారు. ఆయన శనివారం బత్తలపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ నిబంధనల మేరకు పదో తరగతి పరీక్ష ఫీజు రూ. 125 మాత్రమే తీసుకోవాలని, అయితే ప్రయివేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో రూ. 800 వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ విషయాన్ని విద్యాశాఖాధికారి నాగరాజు, పరీక్షల విభాగం అధికారి గోవింద్‌నాయక్ దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదన్నారు. అధికంగా ఫీజు వసులు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని, లేకుంటే విద్యార్థులకు న్యాయం జరిగే వరకూ ఉద్యమిస్తామని స్పషం చేశారు.

సైన్స్‌పై మక్కువ పెంచడానికే 'చెకుముకి'

పెనుకొండ : విద్యార్థుల్లో సైన్స్ పట్ల అభిరుచి పెంచడానికి చెకుముకి టాలెంట్ టెస్టులు ఉపయోగపడతాయని జెవివి జిల్లా కార్యదర్శి ఎ.హరి పేర్కొన్నారు. పట్టణంలో శనివారం ఆయన మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పెనుకొండ జోన్ కమిటీ ఆధ్వర్యంలో రొద్దం, పెనుకొండ, సోమందేపల్లి మండలాల పరిధిలోని 30 ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించామని, 1,877 మంది విద్యార్థులు పాల్గొన్నారన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ అధ్యక్షులు ఎంకె.నబి, ప్రధాన కార్యదర్శి అధ్యక్షులు బి.ఇమ్రాన్‌బాషా పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

పుట్టపర్తి రూరల్ : వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హెల్త్ క్యాంపులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవా లని డిఎంహెచ్ఒ ఎస్‌వి కృష్ణారెడ్డి సూచించారు. మండల పరిధిలోని కప్పలబండ గ్రామంలో శనివారం నిర్వహించిన వ్యాధి నిరోధక టీకా శిబిరాన్ని, ఆయుష్మాన్ భారత్ కింద ఏర్పాటుచేసిన హెల్త్ మేళాను ఆయన సందర్శించి పిల్లలకు టీకా వేసే కార్యక్రమాన్ని పరిశీలించారు. బాలింతలు, గర్భిణులు ఆరోగ్యవంతమైన జీవనం సాగించాలని, పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందన్నారు. ప్రతి ఫ్రైడేని డ్రైడేగా పాటించి జ్వరాల బారిన పడకుండా ఉండాలని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో నగేష్, సూపర్‌వైజర్ వెంకటరమణ, ఎంఎల్‌హెచ్‌పి అపర్ణ, ఎఎన్ఎం ప్రమీల, ఆశా కార్యకర్త జ్యోతి పాల్గొన్నారు.

పోటీలకు ఎంపికైన విద్యార్థులతో డైరెక్టర్ పృథ్వీరాజ్

రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీలకు యశోద విద్యార్థులు

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీలకు పట్టణంలోని యశోద పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు శనివారం పాఠశాల డైరెక్టర్ పృథ్వీరాజ్ తెలిపారు. పాఠశాలలో ఆయన మాట్లాడుతూ శుక్రవారం అనంతపురం నగరంలో జరిగిన అండర్-14, 17 జిల్లా స్థాయి త్రోబాల్ పోటీల్లో తమ విద్యార్థులు పాల్గొన్నారన్నారు. అండర్-17లో తన్మయిశ్రీచరణ్, అండర్-14 విభాగంలో హేమశ్రీ, శ్రీవైష్ణవి, రఘుచందు, ప్రణవ్ ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీలకు ఎంపికయ్యారన్నారు. ఎంపికైన విద్యార్థులను డైరెక్టర్‌తో పాటు ప్రిన్సిపల్ అనూప్, పిఇటి అశోక్, ఉపాధ్యాయులు అభినందించారు.

నేడు 'డయల్ యువర్ ఆర్టీసీ డిఎం'

పుట్టపర్తి క్రైమ్ : స్థానిక ఆర్టీసీ డిపో కార్యాలయంలో ఆదివారం(నేడు) ఉదయం 11 నుంచి 12 గంటలవ మధ్య 'డయల్ యువర్ డిపో మేనేజర్' కార్యక్రమం నిర్వహిస్తున్నామని డిపో మేనేజర్ ఇనాయతుల్లా శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. డిపో పరిధిలోని ప్రయాణికులు, ప్రజలు ఆర్టీసీ బస్సులకు సంబంధించి అభిప్రాయాలు, సలహాలను 99592 25857 నంబర్‌కు ఫోన్ చేసి తెలపవచ్చున్నారు.

వాలంటీర్ కుటుంబానికి వైఎస్ఆర్ బీమా

గోరంట్ల రూరల్ : మండల పరిధిలోని వానవోలు తండా పంచాయతీ గుంటిపల్లితండాలో వాలంటీర్‌గా పని చేసే కె.రమేష్ నాయక్ అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం తెల్లవారుజామున మృతిచెందాడు. అతడికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఆ కుటుంబానికి వైఎస్ఆర్ బీమా తక్షణ సాయం కింద రూ. 10వేలను వానవోలు ఉప సర్పంచి బుల్లెట్ బాబు, సింగిల్‌విండో అధ్యక్షులు రాజేంద్రప్రసామి, వానవోలు, వానవోలు తండా సర్పంచులు శ్రీరాములు, పార్వతి రమణానాయక్, వెంకటేష్ నాయక్ అందజేశారు. వానవోలు, తండా సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు రమేష్ మృతదేమాన్ని సందర్శించి నివాళులర్పించారు.

ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

మడకశిర : మండల పరిధిలోని కళుమర్రి గ్రామంలో శనివారం ఆదికవి ఆదికవి వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే గ్రామంలో మహిళలు జ్యోతులు ఊరేగించి ప్రత్యేక పూజలు చేశారు. యువత, కుల పెద్దలు వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

రాళ్లపల్లిలో తాగునీటి సమస్య పరిష్కారం

గుడిబండ : మండల పరిధిలోని రాళ్లపల్లి గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. గ్రామంలో కొన్ని నెలలుగా తాగునీటి ఎద్దడి నెలకొనడంతో సర్పంచి లక్ష్మీనారాయణ, ఎంపిటిసి సురేష్ ఎమ్మెల్యే తిప్పేస్వామి దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే ఆదేశాల మేరకు శనివారం ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు బోరు వేయించగా దాదాపు 3 ఇంచుల నీళ్లు పడ్డాయి.

రామాలయానికి విరాళం

పుట్టపర్తి రూరల్ : మండల పరిధిలోని సుబ్బరాయునిపల్లి గ్రామంలో పునర్నిర్మిస్తున్న రామాలయానికి శనివారం ఇదే గ్రామానికి చెందిన గాంగేనాయక్ కుమారులు శ్రీరామ్‌నాయక్, జయనాయక్ రూ. 50 వేలు అందజేశారు. అనంతరం వారు గ్రామంలో వెలసిన అక్కదేవతలను దర్శించుకున్నారు. రామాలయం నిర్మాణానికి భవిష్యత్తులో కూడా సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు గోపాల్‌రెడ్డి, బొమ్మయ్య, జయరాంరెడ్డి, సుందర్ రాజు, చంద్రాయుడు, రంగారెడ్డి, మహానంద, శంకర్‌నాయక్, బెస్త రంగప్ప పాల్గొన్నారు.

కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

హిందూపురం : బెంగళూరుకు చెందిన ట్రినిటీ ఆర్గనైజేషన్, శంకర్ నేంత్రాలయ వారు సంయుక్తంగా అంధత్వ నివారణకు కృషి చేయడం అభినందనీయమని సి అండ్ ఐజి మిషన్ చర్చి అధ్యక్ష, కార్యదర్శులు అనిల్‌కుమార్, పాల్ పేర్కొన్నారు. పట్టణంలోని అల్ హి లాల్ పాఠశాల ఆవరణలో శనివారం ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని వారు ప్రారంభించారు. శిబిరంలో 525 మందికి కంటి పరీక్షలు నిర్వహింగా 185 మందిని శస్త్రచికిత్స కోసం బెంగళూరుకు తరలిచారు. గత నెల శస్త్రచికిత్స చేయించుకున్న వారికి కంటి అద్దాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ట్రినిటీ ఆర్గనైజేషన్ అధ్యక్ష కార్యదర్శులు కుమార్‌రాజా, ఉషారాణి, కంటి వైద్య నిపుణులు డాక్టర్ అనూహ్య, డాక్టర్ సృష్టి, క్యాంపు ఇన్‌ఛార్జి శివ ప్రసాద్, రహంతుల్లా పాల్గొన్నారు.

మెళవాయి గోవిందరెడ్డికి సన్మానం

మడకశిర : మండల పరిధిలోని మెళవాయి గ్రామానికి చెందిన న్యాయవాది, సాహితీవేత్త గోవిందరెడ్డి దంపతులను శనివారం కన్నడ సాహితీ పరిషత్ ఆంధ్రప్రదేశ్ వారు ఘనంగా సన్మానించారు. కన్నడ సాహితీ పరిషత్ నాయకులు మాట్లాడుతూ మెలవాయి గోవిందరెడ్డి తమ సంస్థకు అనేక సలహాలు, సూచనలు అందించారని గుర్తు చేసుకున్నారు. మెలవాయి గోవిందరెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతం గడినాడు ప్రాంతంగా కాక కర్నాటకలో కలిపితేనే న్యాయం జరుగుతుందని, ఇందుకోసం నేను సైతం అనేక ప్రయత్నాలు చేశానని వివరించారు. కార్యక్రమంలో కన్నడ సాహితీ పరిషత్ అధ్యక్షులు అంజన్ కుమార్, కోశాధికారి జయశంకర్, పాత్రికేయులు లోకేష్, స్థానిక న్యాయవాది ఉమేష్ చంద్ర, కర్నాటక ఏకీకరణ సమితి నాయకులు ఆనందంగారెడ్డి పాల్గొన్నారు.

ప్రజారక్షణభేరి గోడపత్రిక విడుదల

ప్రజాశక్తి-నల్లచెరువు

ప్రజారక్షణభేరి గోడపత్రికలు విడుదల చేస్తున్న సిఐటియు నాయకులు

ఈ నెల15వ తేదీ విజయవాడలో నిర్వహించే ప్రజారక్షణభేరి బహిరంగ సభను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం ఆయన స్థానిక బస్టాండ్ కూడలిలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు రమేష్, సిఐటియు జిల్లా నాయకులు శ్రీరాములు, మండల కార్యదర్శి రామకృష్ణతో కలిసి 'ప్రజారక్షణ భేరి' గోడపత్రికలను విడుదల చేశారు. వారు మాట్లాడుతూ అసమానతలు లేని సమాజం కోసం రాష్ట్ర వ్యాప్తంగా సిపిఎం ఆధ్వర్యంలో జాతాలు నిర్వహించామన్నారు. ఈ నెల 15వ తేదీ ముగింపు సందర్భంగా ప్రజారక్షణభేరి పేరుతో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామన్నారు. అందులో సిపిఎం జాతీయ, రాష్ట్ర స్థాయి నాయకులు పాల్గొని ప్రసంగిస్తారన్నారు. కార్యక్రమంలో సాంబశివ, రామకష్ణ, శ్రీరాములు, వెంకటేష్, ఆంజనేయులు, కష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ : పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్‌లో సిపిఎం మండల కార్యదర్శి రమేష్ ఆధ్వర్యంలో 'చలో విజయవాడ' పోస్టర్లను విడుదల చేశారు. రమేష్ మాట్లాడుతూ ఎపికి ప్రత్యేకహోదా, రాజధాని, పోలవరం, కడప ఉక్కు ఫ్యాక్టరీ, రామయ్యపట్నం మేజర్‌పోర్టు, రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ, కేంద్ర విద్యా సంస్థల ఏర్పాటు, రైల్వే జోన్ తదితర డిమాండ్లపై సభలో మాట్లాడాతారన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు తిప్పన్న, గంగాధర్, బాబావలి, వెంకటరాముడు, మహబూబ్‌బాషా, మూర్తి, చిన్న వెంకటేష్, బావమ్మ, ఆటో కార్మికుల యూనియన్ నాయకులు హరి, నరేష్, కుళ్లాయప్ప, శివ, మోహన్, వేణుగోపాల్, రామంజి, మణి, సుధాకర్, ప్రసాద్, మనోహర్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

గాండ్లపెంట : 'చలో విజయవాడ' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల సిపిఎం నాయకులు కెకె.రాజారెడ్డి, ఖాదర్‌బాషా కోరారు. ఈ మేరకు గాండ్లపెంటలో గోడ పత్రికలు విడుదల చేశారు. వారు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాజారెడ్డి, నారాయణ, శివయ్య, తదితరులు పాల్గొన్నారు.

రొద్దం : స్థానిక బస్టాండ్ ఆవరణలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో 'చలో విజయవాడ' కరపత్రాలను విడుదల చేశారు. నాయకులు మాట్లాడుతూ విజయవాడలో జరిగే కార్యక్రమానికి మండలం నుంచి రైతులు, ప్రజలు అధిక సంఖ్యలో తరలివెళ్లాలని కోరారు. కార్యక్రమంలో వ్యకాసం నాయకులు ఫకృద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

మోడీ వల్ల మాదిగలకు ఒరిగిందేమిటి..?

మాదిగ దండోరా రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు దండు వీరయ్య

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న దండు వీరయ్య

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వల్ల మాదిగలకు ఒరిగిందేమీ లేదని మాదిగ దండోరా రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు దండు వీరయ్య తెలిపారు. పుట్టపర్తిలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మాదిగలు మూడు దశాబ్దాలకు పైగా ఎస్సీ రిజర్వేషన్, వర్గీకరణ కోసం రాజీలేని పోరాటం సాగిస్తున్నారన్నారు. ప్రతి రాజకీయ పార్టీ మాదిగల ఓట్లు దండుకుని అధికారం చేపట్టిన అనంతరం మొండి చేయి చూపడం రివాజుగా మారిందన్నారు. గతంలో కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కానీ, 9 ఏళ్లుగా అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వంగానీ ఎస్సీ వర్గీకరణ కోసం చేసిన ప్రయత్నాలేవీ లేవన్నారు. తెలంగాణలో మాదిగల ఓట్లతో కొన్ని సీట్లు అయినా సాధించి బిజెపి ఉనికి కాపాడుకోవడం కోసం మోడీ మాదిగలతో సభ నిర్వహించారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం భూముల కొనుగోలుకు కొత్త చట్టం చేసి ఎస్సీ, ఎస్టీలకు భూములు లేకుండా చేస్తుందని విమర్శించారు.

ఆకట్టుకున్న నృత్య ప్రదర్శన

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

మానస నృత్యకళా కేంద్రం సభ్యుల నృత్య ప్రదర్శన

కార్తీక బ్రహ్మోత్సవాల్లో భాగంగా తిరుపతి నగరంలోని శిల్పారామంలో శుక్రవారం ధర్మవరం పట్టణానికి చెందిన మానస నృత్య కళా కేంద్రం గురువు మానస శిష్య బృందం ప్రదర్శించిన శ్రీనివాస కల్యాణం, అన్నమయ్య జీవిత చరిత్ర నృత్యరూపక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అలివేలుమంగమ్మ పాత్రలో మానస, వెంకటేశ్వరస్వామి పాత్రలో సోమశేఖర్, అన్నమయ్య పాత్రలో కెఎస్ కృష్ణ, భృగుమహర్షి పాత్రలో అస్లాం, ఆకాశరాజు పాత్రలో చంద్ర, ఎరుకలసాని పాత్రలో దుర్గ, వకులామాత పాత్రలో అమృతతో పాటు శిష్య బృందం నిర్వహించిన ప్రదర్శనలు భక్తులకు ఎంతగానో ఆకట్టుకున్నాయి.

19న మెగా వైద్యశిబిరం

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

వైద్య శిబిరం కరపత్రాలు విడుదల చేస్తున్న సిఐ సుబ్రహ్మణ్యం, యువర్స్ ఫౌండేషన్ ప్రతినిధులు

పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఈ నెల 19వ తేదీ నిర్వహించే ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వన్ టౌన్ సిఐ సుబ్రమణ్యం, యువర్స్ ఫౌండేషన్ అధ్యక్షులు వైకె. శ్రీనివాసులు సూచించారు. ఈ మేరకు శనివారం వైద్య శిబిరానికి సంబంధించిన కరపత్రాలను సిఐ విడుదల చేశారు. యువర్స్ ఫౌండేషన్ సౌజన్యంతో బెంగళూరుకు చెందిన కావేరి ఆస్పత్రి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు శ్రీనివాసులు తెలిపారు. కార్యక్రమంలో ఫౌండేషన్ కార్యదర్శి సుంకు సుకుమార్, కోశాధికారి రాధాక్రిష్ణ, సభ్యులు చాంద్‌బాషా, శీలా నాగేంద్ర, బండి నాగేంద్ర, రమేశ్‌బాబు, ఒవి ప్రసాద్, శివప్రసాద్ పాల్గొన్నారు.

వైసిపికి నిరుద్యోగులే గుణపాఠం చెబుతారు

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

రాబోయే ఎన్నికల్లో వైసిపికి నిరుద్యోగులు తగిన గుణపాఠం చెబుతారని తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి చిన్నూరు విజయ్‌చౌదరి పేర్కొన్నారు. తెలుగు యువత ఆధ్వర్యంలో శనివారం పట్టణంలో భిక్షాటన చేశారు. విజయ్‌చౌదరి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చాక ఏటా జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేస్తానని చెప్పిన సిఎం జగన్ అధికారంలోకి వచ్చాక నిరుద్యోగులను నిట్టనిలువునా మోసం చేశారని మండిపడ్డారు. కార్యక్రమం లో తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి అంబులెన్స్ రమేష్, రాష్ట్ర కార్యదర్శి నరేష్, తెలుగు యువత జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుమలేశ్, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి గంగాధర్, శ్రీనివాసరెడ్డి, టిఎన్ ఎస్ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఇర్షాద్, నియోజకవర్గ అధికార ప్రతినిధి సుధాకర్ నాయుడు, తెలుగు యువత నియోజకవర్గ కార్యదర్శి యుగంధర్, నాయకులు హరి, ఆది, చిన్న, రాజు, కాటమయ్య, నరేశ్, పవన్ పాల్గొన్నారు.

విద్యాసంస్థల్లో ముందస్తు దీపావళి వేడుకలు

ధర్మవరం టౌన్ : పట్టణంలోని కాకతీయ విద్యానికేతన్‌లో శనివారం దీపావళి వేడుకలను ఉపాధ్యాయులు, విద్యార్థులు ముందస్తుగా ఘనంగా నిర్వహించారు. కరస్పాండెంట్ నిర్మలాజయచంద్రారెడ్డి మాట్లాడుతూ చీకటిని పారదోలి వెలుగులు తెచ్చే పండుగ దీపావళి అన్నారు. పిల్లలు టపాసులు కాల్చేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో స్కూల్ ఫౌండర్ మేడాపురం రామిరెడ్డి, డైరెక్టర్లు శెట్టిపి సూర్యప్రకాశ్ రెడ్డి, పద్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముదిగుబ్బ : స్థానిక పివిఎస్ స్కూల్‌లో ఛైర్మన్ నాయుడు ఆధ్వర్యంలో దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఛైర్మన్ విద్యార్థులకు దీపావళి పండుగ విశిష్టతను తెలిపారు. ఇళ్లల్లో నూనె దీపాలు ఉంచి పండుగ జరుపుకోవాలని, కాలుష్యానికి, కంటి గాయాలు, అగ్ని ప్రమాదాలకు దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థులకు సత్యభామ, శ్రీకృష్ణుని వేషధారణలో దీపాలు వెలిగించారు. చెడుపై మంచి గెలిచిన రోజుగా వివరిం చి నరకాసురుడి దిష్టిబొమ్మను దహనం చేశారు. చిన్నారులు చేసిన నృత్యాలు అలరించాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

కదిరి టౌన్ : రూరల్ మండలం పరిధి లోని బూరుగుపల్లికి చెందిన వైసిపి నాయకుడు వేపరాళ్ల రాజు అనారోగ్యంతో బాధపడుతుండగా ఎమ్మెల్యే సిద్ధారెడ్డి శనివారం వారి ఇంటికి వెళ్లి పరామర్శించి రూ. 10 వేలు అందజేశారు. ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాణసంచా దుకాణాల్లో నిబంధనలు తప్పనిసరి

పుట్టపర్తి క్రైమ్ : పట్టణంలో బాణసంచా దుకాణాలు నిర్వహించే వ్యాపారులు తప్పనిసరిగా నియమ నిబంధనలు పాటించాలని అర్బన్ సిఐ కొండారెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. బాణసంచా నిల్వ చేసే కేంద్రాల నిర్వా హకులు, తయారీ, విక్రయదారులు లైసెన్సు కలిగి ఉండాలన్నారు. బాణసంచాను జనావాసాలు, విద్యాసంస్థలు, హాస్పిటల్స్‌కు దూరంగా అధికారులు సూచించిన ప్రదేశంలోనే విక్రయించాలన్నారు. మైనర్లను ఉపయోగించరాద న్నారు. దీపావళి రోజున సాయింత్రం 5 గంటల తరువాత అమ్మకాలు జరపరాదన్నారు.

కొత్తచెరువు : వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన దుకాణాల్లో లైసెన్స్ కలిగిన బాణసంచా వ్యాపారులు నియమ, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సిఐ రాగిరి రామయ్య, ఎస్ఐ సురేష్‌బాబు తెలిపారు. దుకాణాల వద్ద జాగ్రత్తలు పాటించాలని, నీళ్లు, ఇసుక ఏర్పాటు చేసుకోవాలన్నారు.

గుడికట్ల సంబరాల పోస్టర్లను విడుదల చేస్తున్న కురుబ సంఘం నాయకులు

గుడికట్ల సంబరాలను జయప్రదం చేయండి

పుట్టపర్తి అర్బన్ : గుడికట్ల సంబరా లను విజయవంతం చేయాల ని కురుబ సంఘం జిల్లా అధ్యక్షుడు సామకోటి ఆదినా రాయణ పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం గుడికట్ల సంబరాల పోస్టర్లను విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ కురుబల సంస్కృతి, సంప్రదాయాలను కొనసాగించే దిశగా ఈ నెల 19వ తేదీ అనంతపురం నగరంలోని ఆర్ట్స్ కళాశాల మైదానంలో గుడికట్ల సంబరాలు నిర్వహిస్తున్నామన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి కురుబలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం గౌరవాధ్యక్షులు శివానంద, వర్కింగ్ ప్రెసిడెంట్ మంజునాథ్, ప్రధాన కార్యదర్శి రమేష్, ప్రచార కార్యదర్శి కేసాని ఆదినారాయణ, నాయకులు పవన్, కమ్మన్న, నారాయణస్వామి, మల్లికార్జున, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

పంపుసెట్ చోరీ

లేపాక్షి : మండల పరిధిలోని కొండూరు గ్రామంలో ప్రభుత్వ భూమిలో ఏర్పాటు చేసిన మోటార్ పంపు సెట్‌ను దొంగలు ఎత్తుకెళ్లారు. దీనిపై తహశీల్దార్ బాబు ఫిర్యాదు మేరకు ఎస్ఐ గోపి సంఘటనా స్థలం చేరుకొని మోటార్ పంపు సెట్లను బయటకు తీసి పరిశీలించగా రెండింటిలో ఒకటి చోరికి గురైందని నిర్ధారణ చేసుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. కాగా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రమణ మాట్లాడుతూ రైతులు వారి పొలాల్లో పంటలు వేసుకోగా వారి మాటలు పక్కన పెట్టి కుశలవ సంస్థకు చెందిన మోటార్ పంపులను కాపాడుతున్నారని విమర్శించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు జ్యోతమ్మ, రైతులు పెద్ద తిప్పన్న, నాగరాజు, నరసింహప్ప, రామకృష్ణ పాల్గొన్నారు.

పట్టపగలు బైక్ అపహరణ

అమరాపురం : స్థానిక కొబ్బరి విజయ్‌కుమార్ ఎంటర్‌ప్రైజెస్ షాపు ముందు నిలిపిన ద్విచక్ర వాహనం(ఎపి 39 క్యూ సి 3498) పట్టపగలు చోరీకి గురైంది. బాధితుడు గుడిబండ మండలంలోని ఆచారపాలెం రాజేష్ పోలీసుకు ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు.

మౌలానా అబుల్ కలాం ఆజాద్‌కు నివాళి

మౌలానా చిత్రపటానికి సెల్యూట్ చేస్తున్న ఎస్పీ మాధవ్‌రెడ్డి

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

స్వాతంత్ర్య సమరయోధుడు, భారత రత్న డా. మౌలానా అబుల్ కలాం ఆజాద్ జాతీయ విద్యా విధానంలో ఎన్నో సంస్కరణలు ప్రవేశపెట్టి వాటి అమలుకు విశేష కృషి చేసిన మహనీయుడు అని ఎస్పీ ఎస్వీ మాధవ్‌రెడ్డి కొనియాడారు. ఆజాద్ జయంతి సందర్భంగా శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎస్పీ మాట్లాడుతూ ఆజాద్ భారత మొట్టమొదటి విద్యాశాఖ మంత్రిగా నియమింపబడి విద్యా విధానంలో ఎన్నో సంస్కరణలు తెచ్చారన్నారు. కార్యక్రమంలో ఎఎస్పీ విష్ణు, ఎఆర్ డిఎస్పీ విజయ్ కుమార్, ఆర్ఐలు టైటాస్, రాజశేఖర్‌రెడ్డి, నారాయణ, ఆర్ఎస్ఐలు రాజు, వెంకటేశ్వరరావు, ప్రదీప్‌సింగ్, సిబ్బంది పాల్గొన్నారు.

కదిరి టౌన్ : ఆజాద్ జయంతి పురస్కరించుకొని పట్టణంలోని ఉర్దూ మున్సిపల్ మెయిన్ స్కూల్‌లో కొక్కంటి జడ్పి హైస్కూల్ హెచ్ఎం సుబానుల్లా అధ్యక్షతన జాతీయ విద్యా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ప్రముఖ వైద్యులు డాక్టర్ సిఎస్. ఇస్మాయిల్ ఆజాద్, చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ సివి.మదన్‌కుమార్ హాజరయ్యారు. 30 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో మహబూబ్ బాషా, వైవి సుబ్బారెడ్డి, ముంతాజ్అలి, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి చెన్నూర్ తాహెర్ వలి, మల్లికార్జున, ఆజం బాషా, రమణనాయక్, అయూబ్‌బాషా, భార్గవ, రవివర్ధన్‌రెడ్డి, ఖాజామొయిద్దీన్, రవినాయక్, నాగరాజునాయక్, బాబ్‌జాన్, అనీష్, గయాజ్, పాల్గొన్నారు.

హిందూపురం : స్వాతంత్రోద్యమంలో ప్రముఖ పాత్ర వహించిన మహనీయుడు అబుల్ కలాం ఆజాద్ అని ృట్టణంలోని బాలయేసు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జియావుల్లాఖాన్ కొనియాడారు. కళాశాలలో శనివారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జాతీయ విద్యా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఆజాద్ దేశ మొదటి విద్యా శాఖా మంత్రిగా విద్యా విధానంలో అనేక మార్పులు తీసుకొచ్చారన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు అశ్వర్థ నారాయణ, హరీష్ ఆజాద్ జీవిత చరిత్రను, ఆల్-హి-లాల్ పత్రిక ద్వారా ఆయన సాధించిన గొప్ప విజయాలను విద్యార్థులకు వివరించారు.

పెనుకొండ : మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతిని పురస్కరించకుని ఆయనకు ఘన నివాళులు అర్పించారు. శనివారం నాడు పట్టణంలోని ఎమ్మెల్యే శంకర్ నారాయణ కార్యాలయంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అబుల్ కలాం దేశానికి విశేష సేవలు అందించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ధర్మవరం టౌన్ : పట్టణంలోని విశ్వ భారతి ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో కరస్పాండెంట్ రిజ్వాన్‌బాషా ఆధ్వర్యంలో జాతీయ విద్యా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కరస్పాండెంట్ రిజ్వాన్‌బాషా, హెచ్ఎం రమణ మాట్లాడుతూ దేశానికి మొదటి విద్యాశాఖ మంత్రిగా పని చేసిన ఆజాద్ విద్యాభివృద్ధికి విశేష కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో ఎఒ కరీముల్లా, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

పశు విజ్ఞాన బడిపై రైతులకు అవగాహన

చెన్నేకొత్తపల్లి : మండల పరిధిలోని మేడాపురం గ్రామంలో శనివారం కనుముక్కల పశు వైద్యాధికారి డాక్టర్ శివకుమార్ ఆధ్వర్యంలో రైతులకు పశువిజ్ఞానబడిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పశుపోషణ సంరక్షణ చర్యలు, పాడి పశువుల్లో పాల దిగుబడిపై సూచనలు, సలహాలు ఇచ్చారు. పశువుల ఆరోగ్య సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తే మెరుగైన వైద్యం అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. గేదెలు, ఆవులు ఎదకు వచ్చిన సమయం గుర్తించి సకాలంలో ఎద సూదులు వేయించాలన్నారు. పశువుల పాకలు, షెడ్లను నిత్యం శుభ్రంగా ఉంచుకోవా లన్నారు.

రాష్ట్రాభివృద్ధే సిఎం జగన్ ధ్యేయం

లేపాక్షి : రాష్ట్రాభివృద్ధే సిఎం జగన్ ధ్యేయమని వైసిపి మండల కన్వీనర్ నారాయణ స్వామి పేర్కొన్నారు. 'వై ఎపి నీడ్స్ జగన్' కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక బస్టాండ్ ఆవరణలో వైసిపి జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి గత టిడిపి ప్రభుత్వానికి, వైసిపి ప్రభుత్వానికి మధ్య తేడాను వివరించారు. కార్యక్రమంలో జడ్పిటిసి శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచులు ఆదినారాయణ, అశ్వర్థ నారాయణ, మంజునాథ్ వైస్ ఎంపిపిలు అంజన్‌రెడ్డి, లీలావతి, జెసిఎస్ మండల కన్వీనర్ శ్యాంప్రసాద్‌రెడ్డి, అగ్రి బోర్డ్ అడ్వైజరీ ఛైర్మన్ ప్రభాకర్‌గౌడ్, సర్పంచులు పాల్గొన్నారు.

టిడిపి కరపత్రాలు పంపిణీ

ముదిగుబ్బ : 'బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గారంటీ' కార్యక్రమంలో భాగంగా శనివారం టిడిపి నాయకులు పట్టణంలోని 14వ వార్డులో ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. మినీ మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో నాయకులు తుమ్మల మనోహర్, రామాంజనేయులు, వేలూరు జయచంద్ర, చిన్నపుల్లప్ప, దొండేటి శ్రీరాములు, టి.మధు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కరాటే అవసరం

హిందూపురం : ఆత్మరక్షణ విద్య అందరికీ అవసరమని ఎల్ఆర్‌జి ప్రిన్సిపల్ ప్రసాద్ పేర్కొన్నారు. రూరల్ మండల పరిధిలోని ఎల్ఆర్‌జి పాఠశాలలో శనివారం కరాటే మాస్టర్ రఫిక్‌అహ్మద్ ఆధ్వర్యంలో కరాటే బెల్టు పరీక్షలు నిర్వహించగా 80 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ప్రతిభ ఆధారంగా విద్యార్థులకు వివిధ బెల్టులు ప్రదానం చేశారు. ఎల్ఆర్‌జి విద్యాలయ పాఠశాల ప్రసాద్, ఎల్ఆర్‌జి పబ్లిక్ స్కూల్ హెచ్ఎం భారతి, విద్యాసంస్థల ఎఒ సంజీవరెడ్డి మాట్లాడుతూ కరాటే కోసం తాము ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. పోటీలకు న్యాయ నిర్ణేతలుగా రియాజ్, జనార్ధనరెడ్డి, శివరాజ్, గంగాధర్ వ్యహరించారు.

విద్యార్థులతో పాఠశాల హెచ్ఎంలు ప్రసాద్, భారతీలు

14 నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

పుట్టపర్తి అర్బన్ : ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకూ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ శాఖ అధికారి ఎన్.ఆంజనేయులు తెలిపారు. ఈ మేరకు శనివారం గ్రంథాలయ పోస్టర్లు, కరపత్రాలను మున్సిపల్ ఛైర్మన్ తుంగ ఓబుళపతి ఆధ్వర్యంలో విడుదల చేశారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆంజనేయులు మాట్లాడుతూ గ్రంథాలయాలు అందిస్తున్న సేవలను ప్రజలకు తెలియజేసేందుకు వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. వారోత్సవాలను పాఠకులు, విద్యావేత్తలు విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో రామాంజనేయులు, ఉపాధ్యాయులు నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్లను విడుదల చేస్తున్న మున్సిపల్ ఛైర్మన్ ఓబుళపతి

ఆర్టీసీ డిఎంకు విద్యార్థుల వినతి

మడకశిర : విద్యాసంస్థల వేళలకు అనుగుణంగా ఆర్టీసీ బస్సును నడపాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పిడిఎస్‌యు) జిల్లా అధ్యక్షులు ఉమేష్‌నాయక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం విద్యార్థులు ఆర్టీసీ డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. ఉమేష్ మాట్లాడుతూ ప్రతిరోజూ వందలాది మంది విద్యార్థులు అగళి నుంచి మడకశిరకు పాఠశాలలు, కళాశాలలకు వస్తారన్నారు. విద్యాసంస్థల వేళకు అనుగుణంగా బస్సు సర్వీసు లేకపోవడంతో 3 నెలల నుంచి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. బస్ పాస్ ఉన్నా ప్రయివేట్ వాహనాల్లో ఛార్జీ చెల్లించి ప్రయాణం చేయాల్సి వస్తుందన్నారు. కావున విద్యాసంస్థల వేళలకు అనుగుణంగా బస్సును నడపాలని, లేనిచో విద్యార్థులతో కలిసి ఆర్టీసీ డిపో మేనేజర్ కార్యాలయాన్ని హెచ్చరించారు.

ఆర్టీసీ డిపో మేనేజర్‌కు వినతి పత్రం అందజేస్తున్న విద్యార్థులు

సమగ్రాభివృద్ధిపై చర్చేది?

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

దేశంలోనే అత్యంత వెనుకబడిన ప్రాంతం ఉమ్మడి అనంతపురం జిల్లా. అత్యల్ప వర్షపాతం నమోదయ్యే ప్రాంతం కూడా ఇదే. ఇటువంటి ప్రాంతంలో సమగ్రాభివృద్ధికి ఉన్న అవకాశాలపై అనేక ఏళ్లుగా చర్చ నడుస్తూనే ఉంది. సాగునీటి వసతి కల్పించడం... ఉపాధి అవకాశాలు మెరుగుపరచడంపై దృష్టి సారించాలని వామపక్షాలతోపాటు అనేక ప్రజాసంఘాలు ఎప్పుడూ తమ డిమాండ్‌ను ప్రభుత్వాల ముందుంచుతున్నాయి. ఇప్పుడు కూడా ఇదే అంశాన్ని సిపిఎం ముందుకు తీసుకొస్తోంది. ఇందులో భాగంగానే జిల్లా సమగ్రాభివృద్ధిని కాంక్షిస్తూ రాష్ట్ర జాతా ముగిసిన తర్వాత జిల్లాలోనూ స్కూటర్ యాత్ర చేపట్టింది. జిల్లాలోని వనరులతోపాటు, అభివృద్ధికి ఎలాంటి చర్యలు తీసుకోవాలన్న సూచనలు చేయడమే కాకుండా, దీనిపై ప్రచారాన్ని నిర్వహిస్తోంది. అత్యల్ప సాగునీటి వసతి ఉన్న ఈ ప్రాంతంలో హంద్రీనీవా ఆధునీకరణతోపాటు, తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువ ఆధునీకరణ చేపట్టాలని కోరుతోంది. అదేవిధంగా చెరువుల అనుసంధానం చేయాలని, ఉద్యానవన పంటలకు తగినంత ప్రోత్సాహకాలను అందివ్వాలని ఇలా అనేక డిమాండ్లను ప్రభుత్వాల ముందు సిపిఎం ఉంచింది. ఇక విలువైన ఖనిజ సంపదకు నిలయమైన ఈ కరువు నేలలో ఇనుప ఖనిజం, బంగారు ఖనిజం, వజ్ర నిక్షేపాల నిలయంగానూ ఉంది. ఇవి కాకుండా నాపరాయి, గ్రానైట్ వంటి ఖనిజ వనరులు పుష్కలంగానున్నాయి. వీటి ఆధారంగా పరిశ్రమలను స్థానికంగా నెలకొల్పాలన్న డిమాండ్ ఉంది. సత్యసాయి జిల్లాలో చిలమత్తూరు ప్రాంతంలో ఐటి అభివృద్ధికి అవకాశాలున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రపకటించిన అనేక హామీలు పెండింగులోనున్నాయి. వీటిని చేపట్టాలని సిపిఎం యాత్రను చేపట్టింది. అంతక మునుపు చర్చావేదిక సైతం నిర్వహించింది. అన్ని వామపక్ష పార్టీలు కూడా దీనికి మద్దతు ఇచ్చాయి. ఇది ఇలాగుంటే ఇంతటి ముఖ్యమైన అంశంపై మాత్రం ప్రధాన రాజకీయ పార్టీలైన వైసిపి, టిడిపి పెదవి విప్పడం లేదు. ఇకపోతే సిఎం జగన్ ఈవారంలో పుట్టపర్తికి విచ్చేసిన సమయంలోనూ జిల్లా అభివృద్ధికి సంబంధించిన అంశాలుగానీ, కరువును ఎదుర్కొనే అంశాన్నిగానీ కనీస ప్రస్థావన చేయకపోవడం గమనార్హం. రెండు పార్టీలు విమర్శలు, ప్రతి విమర్శలు మినహా ఈ ప్రాంతాభివృద్ధికి చేపట్టాల్సిన విషయాల గురించి మాట్లాడలేదు. ఈ ఏడాది తీవ్రమైన దుర్భిక్ష పరిస్థితుల నేపథ్యంలో ఇప్పటికే జిల్లాల నుంచి వలసలు సైతం మొదలయ్యాయి. ఖరీఫ్, రబీ రెండు సీజన్లలోనూ వర్షాభావంతో పంటలు ఏ మాత్రం పండలేదు. ఉపాధి అవకాశాల్లేక అనేక మంది గ్రామాలను వదిలి కర్నాటక, కేరళ రాష్ట్రాలకు ఉపాధి కోసం వలసలు పోతున్నారు. వాటి నివారణ కోసం ఉపాధి హామీ పనులు కల్పించాలని డిమాండ్ చేస్తున్నా పనులు ప్రారంభించిన దాఖలాల్లేవు. కేంద్రం కూడా నిధులు కేటాయించామని చెప్పే ప్రయత్నం చేస్తోంది. ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు ఇటీవల జిల్లాలో పర్యటించి కేంద్రీయ విశ్వవిద్యాలయాన్ని పరిశీలించి నిధులు కేటాయించామని ప్రచారం చేస్తున్నారు. విభజన హామీల్లో వెనుకబడిన ప్రాంతాల ఇస్తామన్న నిధులు మూడు సంవత్సరాలు ఇచ్చి నిలిపివేశారు. దీనిపై బిజెపి నాయకులు ప్రస్తావించడం లేదు. నిధులు రాబట్టే ప్రయత్నం చేస్తామన్న ప్రకటనా లేదు. ఇక బెల్, నాసన్ పనులు నత్తనడకనే నడుస్తున్నాయి. నాసన్‌లో ఒక భవనాన్ని పూర్తి చేసి వచ్చే నెలలో ప్రారంభిస్తామని చెబుతున్నారు. తక్కిన హామీల సంగతుల గురించి పట్టించుకోవడం లేదన్న విమర్శలూ ఉన్నాయి.